మాయావతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ సమావేశం స్థానిక బీఎస్పీ కార్యాలయ ఆవరణంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు డిఎస్ జయరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప దానం హాజరై వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగు భరోసా భారీ బహిరంగ సభకు బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి మే 7వ తారీకు హైదరాబాదు నగరానికి రాబోతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అన్ని జిల్లాల నుండి 25 వేల మంది కార్యకర్తలు హైదరాబాద్ నగరానికి తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానువదానం జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరాం మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు మొగిలి కాల్వ నాగరాజ్ బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు వెంకట్ నారాయణ ప్రొద్దుటూరుఅసెంబ్లీ ఇన్చార్జి ఆనంద్ ప్రొద్దుటూరు నుండి నూతనంగా పార్టీలో చేరిన బాబు మైదుకూరు అసెంబ్లీ ఇంచార్జ్ సోమశేఖర్ బీవీఎఫ్ జిల్లా కన్వీనర్ వీరాంజనేయులు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

మానవత్వం చాటుకున్న మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వం చాటుకున్నారు కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన మాడా క్రాంతి కిషోర్, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు గౌతమ్ (11సంవత్సరాలు) ఆదివారం భాకరాపేట సమీపాన సుమారు 10 గంటల పైన ద్విచక్ర వాహనంలో తండ్రి కొడుకు వెళ్తుండగా లారీ అతివేగంగా వచ్చి తగలడంతో అక్కడికక్కడే కొడుకు చనిపోయాడు. కొడుకు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మగ్గాల పరిస్థితి దారుణంగా వుండటంతో కొద్ది కాలంగా పనులు లేక కుటుంబాన్ని పోషించు కోవడమే భారమై పస్తులు వుంటున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు ఇప్పుడు పిల్లవాడు చనిపోవడంతో కనీసం శవాన్ని పూడ్చడానికి కూడా డబ్బులు లేవని సహాయం చేసి ఆదుకోవాలని మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా వారు మానవత్వంతో స్పందించి దాతల సహాకారంతో 35వేల రూపాయల విరాళాలు సేకరించి అందులో 12500 రూపాయలు విలువచేసే బియ్యం నిత్యావసర సరుకులు ఇవ్వగా అంత్యక్రియలకు గాను 22500 రూ నగదును మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ బాధిత కుటుంబ సభ్యులకు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ చేనేత పరిస్థితి దారుణంగా మారడంతో పూట పూట తినే కుటుంబం అంత్యక్రియలకు ఒకరిని ఆశ్రయించడం ఎప్పుడూ ఎవ్వరినీ చేయిచాచి అడగని కుటుంబం ఇలా ఒకరి సహాయం కోసం అర్థించడం బాధ కలిగించిందని ఆయన తెలిపారు ఇంకా ఎవరైనా దాతలు వుంటే ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉప్పల రామక్రిష్ణ, సామల చెంగయ్య, నందం రామయ్య పాల్గొన్నారు.

రవికుమార్‌బాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలోని మాసాపేటకు చెందిన పీఎం రవికుమార్ బాబు దాదాస్ అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఆదరణకు నోచుకోని వయో వృద్ధులు. పేద విద్యార్థులకు. ఆశ్రయాలు కల్పించడం నిరుద్యోగ యువతకు కుట్టుశిక్షణలో టైప్ రైటింగ్ లో శిక్షణ ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకు దక్కింది. అంతే కాకుండా నిరక్షరాస్యతనిర్మూలన కొరకు కళా జాతరలు నిర్వహిం చి జిల్లాలో అక్షరాస్యత పెంచేందుకు కృషి చేయడంద్వార రాష్ట్ర ప్రభుత్వం సత్కరించడం జరిగింది. కళాకారుడిగా సినీ నటుడుగా పీఎం రవికుమార్ ఆర్కెస్ట్రానెలకొల్పి సింగర్ గా ప్రభుత్వం ద్వారా జిల్లా కలెక్టర్ల ద్వారా అనేక ప్రశంసలు పొంది అవార్డులందుకొన్న వ్యక్తి పీఎం రవికుమార్ బాబు. ఆయన సేవలను గుర్తించి ఈనెల 14వ తేదీన ఢిల్లీ లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుబంధ సంస్థ అయిన జాతీయ బుద్ధిష్ట అంబేద్కర్ సంస్థ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి రవి కుమార్ బాబుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రత్న బిరుదు ప్రదానం చేసి ముగ్గురు కేంద్రమంత్రులు సత్కరించారు. ఈశుభ సందర్భంగా అన్నికుల సంఘాలు రాజకీయ పార్టీల వ్యక్తుల ద్వారా రవి కుమార్ బాబుకు మీ అందరి సహకారంతో ఘనంగా సత్కరించాలని తలంచి ఈనెల 26 బుధవారం ఉదయం 11 గంటలకు మారుతి నగర్ లోని వైస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ నందు సన్మాన కార్యక్రమం జరుగుతుంది.

గ్రామ స్థాయి నుంచి పాలన అందించేందుకే పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు

విశాలాంధ్ర-సిద్ధవటం : ప్రజలకు గ్రామ స్థాయి నుంచి పాలన అందించేందుకే ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ ఫణిరాజకుమారి తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం అవరణంలో సోమవారం 73వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీటీసీలు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ప్రతినిదులు, అధికారులు గ్రామంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి పేదరికాన్ని నిర్మూలించాలన్నారు. పంచాయతీలను ప్రగతి పథంలో నడిపించాలంటే మానవ వనరుల అభివృద్ధి ఎంతో కీలకమైనదన్నారు. మానవ వనరుల అభివృద్ధిలో పరిశుభ్రత, ఆరోగ్యం, జీవనోపాదులు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రభుత్వం ప్రజలకు గ్రామ స్థాయి నుంచే పాలన అందిచాలన్న ఉద్దేశ్యంతో పంచాయతీరాజ్ లో మూడంచల వ్యవస్థను అమలు పరిచిందన్నారు. మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ 1951 నుంచి అమలులో ఉందన్నారు. అప్పుడు పంచాయతీ సమితులు ఉండేవన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ తవ్వకాలు

ఆదాయమే పరమావదిగా గని యజమానులు- కన్నెత్తి కూడా చూడని అధికారులు- గాలిలో కలుస్తున్న ప్రాణాలు

విశాలాంధ్ర-వేముల: వేముల మండలంలోని పలు ప్రాంతాలల్లో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ తవ్వకాలు సాగుతున్నాయి. ఆదాయమే పరమావదిగా గని యజమానులు వ్యవహరిస్తున్నారు. అక్రమంగా ముగ్గురాళ్ల తవ్వకాలు సాగుతున్నా యని తెలిసినా సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదు, దీంతో కొంత మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతు న్నాయి. వివరాల్లోకి వెళితే.. వేముల మండలంలో అపార ఖనిజ సంపద ఉంది. ఈ సంపదను వెలికి తీసేందుకు కొంత మంది స్వార్థపరులు అడ్డదారులు వెతుక్కున్నారు. వీరికి నియమ నిబంధనలు అంటే ఏ మాత్రం పట్టించు కోరు. దీంతో ప్రభుత్వ రాబడికి అడ్డుకట్ట పడుతోందనే విమర్శలు వినవస్తున్నాయి. ఒకవేళ ఏదైనా నిర్లక్ష్యం లేదా అలసత్వం వల్ల ప్రమాదాలు జరిగి ఎవరైనా మరణిస్తే గుట్టుచప్పుడు కాకుండా పెద్ద మనుషుల సమక్షంలో పంచా యతీ చేసి కాస్త కూస్తో బాధిత కుటుంబాలకు చెల్లించి ఆ తర్వాత గని యజమానులు చల్లగా జారుకుంటు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. వేములలో లభించే ముగ్గురాళ్లకు దేశవ్యాప్తంగా గిరాకీ ఉంది. ఇందులో 56 గనులకు అనుమతులు ఉండగా, కేవలం 23 గనులలో పనులు జరుగుతున్నాయి. లీసు గడువు ముగియడంతోనో లేక మరేతర కారణాలతో కొన్ని ఖాళీగానే ఉంటున్నాయి. అనుమతులు ఉన్నవి కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించలేదనే విమర్శలు వినివస్తున్నాయి. భద్రతా నియమాలను తంగలో తొక్కడం అక్రమార్కులకు షరామామూలైంది. ఇకపోతే ఎక్కువగా కడుపేదలు మాత్రమే ముగ్గురాళ్ల పనులకు వెళ్తుంటారు. బతుకు దెరువు కోసం పనికి వెళితే అభద్రతా ప్రభావం వల్ల పరలోకాలకు వెళ్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇంత జరుగు తున్నా గనుల యజమానుల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరమని పలువురు వాపో తున్నారు. గనులశాఖ, రెవెన్యూ అధికారులు అండదండలు పుష్కలంగా ఉండటం వల్లనే గనుల యజమానులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ధనదాహం నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల ఎంతో మంది పేదల ప్రాణాలు హరిమంటున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. అతి ముఖ్యమైన విషయానికి వస్తే బ్లాస్టింగ్‌కు ఉపయోగించే మెటీరియల్ ఎక్కడ నుంచి వస్తుందో తెలియరాని పరిస్థితి. వాటిని నమోదు చేసే రిజిష్టర్లు కూడా ఉండవనే విమర్శలు వివవస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా సర్వోన్నతాధికారులు స్పందించి మైనింగ్ అక్రమ తవ్వకాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

19వ రోజుకు చేరిన మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో పాత జూనియర్ కళా శాల సమీపంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం 19వ రోజుకు చేరింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే నిమిత్తం 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత ఏడాది కూడా కిశోర్ ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా వేసవిలో దప్పిక తీర్చుకోవడానికి మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. తాత్కాలికంగా దాహార్తిని తీర్చుకునేందుకు మార్కెట్‌లో లభించే శీతల పానియాలపై ప్రజలు ఆధారపడతారు. కానీ అలాంటి పరిస్థితి రాకుండా ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. బహుశా వేసవి ముగిసి చల్లని వాతావరణం ఏర్పడ వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని కిశోర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం తగదు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి గారు విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం సిగ్గుచేటు ఉన్నారు.జడ్ కేటగిరి లో ఉన్న ప్రతిపక్ష నాయకుడు పర్యటనను మంత్రి ఆది మూల సురేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రాళ్ల దాడి చేయడం దారుణం అన్నారు. ప్రతిపక్ష నేతపై అనేకసార్లు రాళ్ల దాడులు చేయడం జగన్ రెడ్డి ఐ ప్యాక్ కుట్రలో భాగమే అన్నారు. ఈ కార్యక్రమంలో బూసి రెడ్డి, మద్దకం భాస్కర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి గ్రాస్తులుకు పోషకహర పంపిణి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. డేవిడ్ సుకుమార్ మరియు సిబ్బంది చే ఏడు మంది టీబీ వ్యాధి గ్రాస్తులుకు పోషకహర పంపిణి చేయడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రాస్థులుకు మంచి పోషకహారం అందివ్వడం వలన వారు తొందరగా కోలుకుంటారని, ఇదిరోగి కీ మరియు సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ భాద్యతగా ఒక టీబీ వ్యాధి గ్రాస్తుడు ను దత్తత తీసుకొని పోషకహారం అందించే విధంగా సహకరించగలరు అని అన్నారు. టీబీ వ్యాధి గ్రాస్థులకు రెండవ విడత పోషకహారం వితరణ చేసిన దాతల వివరాలు 1. డాక్టర్.కరీముల్లా 2. డాక్టర్ .అరుణ, 3 లావణ్య, ఆఫీస్ సూపరింటెండెంట్,4. గ్రేస్ వివేకావతి సీనియర్ సహాయకులు 5.వసంత ఫార్మసీస్టు ,6. కీర్తన బయో మెడికల్ ఇంజనీర్,7. షాహినా స్టాఫ్ నర్స్.ఈ కార్యక్రమం లో , టీబీ సూపెర్వైసోర్స్ పవన్ కుమార్ ,మోహన్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం పాకెట్స్ అందజేత

విశాలాంధ్ర - రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గాలివీడు (మం) కోటకడపల్లి కు చెందిన ముదిరెడ్డి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వాళ్ళ అన్న నాగముని రెడ్డి ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమానికి 6 బియ్యం పాకెట్స్ అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర, దాత కుటుంబ సభ్యులు శివారెడ్డి, కుసుమ శ్రీనివాసులు, రాంబాబు, వృద్ధాశ్రమం మేనేజర్ సుబ్బయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమం లో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించిబాధితులకు న్యాయంచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఆశాల వేతనాలు తక్షణమే ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆశా కార్యకర్తలకు మార్చి నెల పెండింగ్ వేతనం 3463 రూపాయలు ఫిబ్రవరి నెలలో నూతనంగా ఎన్నికైన 68 మంది ఆశాలకు రెండు నెలలుగా ఇవ్వవలసిన వేతనం తక్షణం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి .వేణుగోపాల్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సి. బాదుల్లా ఆశాయూనియన్ జిల్లా అధ్యక్షులు కే. కల్పనలు డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని ఆశా కార్యకర్తలకు మార్చి నెల వేతనం పెండింగ్ ఉన్నదని 24వ తేదీ నాటికి కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి నెలలో జిల్లాలో 68 మంది ఆశా కార్యకర్తలను నియమించుకు న్నారని వారికి కూడా ఇంతవరకు రెండు నెలలుగా వేతనం ఇవ్వలేదని వేతనాలు రాకపోవడంతోఆశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. తీవ్రమైన వేసవి కాలం ఉన్నప్పటికీ సొమ్మసిల్లి పడిపోతున్న ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరాయంగా పనిచేస్తున్న వేతనాలు సరైన సమ యానికి రాక పోవడం ఆశాలపట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు తక్షణం ఆశా కార్యకర్తలకు వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలని ప్రభు త్వ సెలవులు అన్నింటిని ఇవ్వాలని ఆదివారం రోజు పూర్తి సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా నాయకులు శాంతమ్మ అమ్ములు శోభారాణి వనిత మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణం గోపవరం రూరల్ బద్వేల్ రూరల్ ప్రాంతంలో నివాసముండే వికలాంగుల అందరికీ పట్టణంలో ఒక వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని బద్వేల్ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జీవన్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పడిగ వెంకటరమణ మాట్లాడుతూ బద్వేల్ పరిసర ప్రాంతంలో 1500 పై బడి వికలాంగులు ఉన్నారని, వారికి సరైన పోషణ లేక నివాసాలు లేక ఇబ్బందికర పరిస్థితుల్లో జీవిస్తున్నారు. బావ దరిద్రంతో కొట్టుమిట్టాడుతున్న నడవలేని స్థితిలో కళ్ళు లేక చేతులు సరిగా పనిచేయక ఏళ్ల తరబడి జీవిస్తున్న ఈ బాగ్యులైన వికలాంగులందరికీ పట్టణంలో వికలాంగుల కాలనీ ఏర్పాటుచేసి వారికి సహకరించాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ముండ్లపాటి పిచ్చయ్య, దివ్యాంగులు ముత్యాల రమణ షేక్ నూరుల్లా, ప్రసన్న కుమార్, కేశవ, కాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగును మొదటి స్థానంలో నిలుపుదాం

ప్రస్తుతం నాలుగవ స్థానం- ఎమ్మెల్యే ఆదేశాలతో చురుకుగా మెగా పీపుల్స్ సర్వే- వైసీపీ నేతల స్పష్టీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రవ్యాప్తంగా 15వేల సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ పేరుతో కొనసాగుతున్న మెగా పీపుల్స్ సర్వే ప్రక్రియలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం నాలుగో స్థానంలో నిలవడం జరిగిందని స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజల మద్దతును పుస్తకంలో నమోదు చేయడంతో పాటు చరవాణుల ద్వారా మిస్డ్‌కాల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంతవరకు రాష్ట్రవ్యాప్తంగా 79లక్షల మిస్డ్‌కాల్స్ నమోదయ్యాయని వివరించారు. 1.65కోట్ల కుటుంబాలను సందర్శించడమే పార్టీ లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు కోటి ఇళ్లను చేరుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి సూచనలు, సలహాల మేరకు రాబోవు రోజుల్లో మిగిలిన 30శాతం ఇళ్లను కూడా సందర్శించి రాష్ట్రంలో మొదటిస్థానానికి చేరుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ ప్రక్రియలో అహర్నిశలు కృషి చేస్తున్న గృహసారధులు, సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలను వారు అభినందించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఎరికల్‌రెడ్డి, దాసరి నారాయణరెడ్డి, గఫూర్, ప్రశాంత్, కెవి సుబ్బారెడ్డి, పెన్నా రశీద్, కోకోకోలా గౌస్, మహ్మద్‌రఫీ, మల్లు వెంకటమోహన్‌రెడ్డి, మహ్మద్ ఆలీ, దండే రవిప్రకాశ్, చిన్నసేట్, ఆర్.ప్రతాప్‌రెడ్డి, ఎల్లారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి, రామలింగారెడ్డి, షర్ఫుద్దీన్, షాహీద్, రమణారెడ్డి, దివాకర్‌రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి పల్లెసీమలే పట్టుకొమ్మలు: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశ అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికీ పల్లెసీమలే పట్టుకొమ్మలు అని.. గ్రామాల్లో సుస్థిర అభివృద్ధికి సర్పంచుల సేవలే ప్రామాణికాలు అని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం కడప జెడ్పి ప్రాంగణం లోని డిపిఆర్ సి భవన్‌లో జిల్లా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జెడ్పి చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డిలు హాజరయ్యి.. సిస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు కృషి చేసిన పలువురు సర్పం చులకు సన్మానం, పురస్కార ప్రదానం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా తొమ్మిది అంశాలకు సంబంధించి.. ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా పరిషత్ పరిధిలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు అత్యుత్తమ ప్రతిభను కనబరచగా.. అందులో వైఎస్ఆర్ జిల్లాలో 19 గ్రామ పంచాయతీలు, అన్నమయ్య జిల్లాకు చెందిన 8 గ్రామ పంచాయతీలు అవార్డులకు ఎంపికయ్యాయి. అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రధాన ప్రామాణికం గ్రామ పంచాయతీలే.. అని, గ్రామ సచివాలయాల్లో పరిపాలనా వ్యవస్థ పటిష్టంగా జరిగితేనే గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో అభివృద్ధి లక్ష్యం సాధ్యం అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి.. గ్రామ స్వరాజ్య పాలనను నెలకొల్పడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు కృషి చేసిన 19 మంది సర్పంచులను సత్కరించడం అభినందనీయం అన్నారు. జెడ్పి చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రధానమైన ప్రజా ప్రతినిధులుగా.. విశిష్టమైన ప్రజా సేవలు అందించే అవకాశం సర్పంచులకు మాత్రమే దక్కుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులురెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. వీరన్న, డీఎల్డివోలు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డిలు, సర్పంచ్ లు, పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

దేశాన్ని పాలించే నైతిక విలువలు మోదీకి లేవు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : దేశాన్ని పాలించే నైతిక విలువలు మోడీకి లేవంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర నేడు ధర్నా చౌక్‌లో జరిగిన సభలో ధ్వజమెత్తారు. స్థానిక సీపీఐ, సీపీఎం పట్టణ కార్యదర్శులు సుబ్బరాయుడు, సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన మోడీ హటావో దేశ్ కి బచావో అంటూ బహిరంగసభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి.చంద్ర మాట్లాడుతూ దేశ లౌకిక వాదానికి పెనుప్రమాదంగా మోడీ విదానాలు దాపురించయన్నరు. రైతు సాగు చట్టల్లోను కార్పొరేట్ల కనుకులమైన చట్టాలు తెచ్చి రైతులను నట్టేట ముంచుతున్నడన్నరు.ఆఖరికి 10 వ తరగతి పాఠ్యాంశంలోను దార్విన్ సిద్ధాంతం ను రద్దు చేసి మను సిద్ధాంతం ఏర్పాటుకు కుట్ర పన్నిన బీజేపీని గద్దె ఎందుకు దింపకుడదో ప్రజలు ఆలోచించాలన్నారు.బీజేపీ యేతర రాష్ట్రాలు తన కంట్రోల్లోకి రావడం లేదని ఎన్ఏఐ చేత వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఒక్కొక్కటి కారు చౌకగా తెగనమ్ముతు భావితరాలకు తీరని ద్రోహానికి బీజేపీ పాల్పడితొందన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ను రద్దుచేసెందుకి కుట్ర పన్ని నిధులను విడుదల చేయడం లేదన్నారు.రాష్ట్రంలో ల్యాండ్, మైన్,మాఫియా ఎదేచ్చగా జరుగుతోందన్నారు. ఈ దశలో బీజేపీని, వైసీపీని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, సమితి సభ్యులు శివారెడ్డి, యోసోబ్, చంద్రశేఖర్, శ్రీను, నరసింహ, ప్రమీల, సీపీఎం నాయకులు ఫక్కిరయ్య,సుబ్బమ్మ, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర, బస్సుయాత్రలతో ఒరిగేదేమి లేదు 2024లో అధికారం మాదే-ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రజలకు ఏ ప్రభుత్వం అయితే మేలు చేస్తుందో అదే ప్రభుత్వం వైపు ప్రజలు మొగ్గు చూపుతారని, లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు బస్సు యాత్రలు ఎన్ని చేసినా ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేసేవిధంగా పరిపాలన సాగిస్తుంటే కేవలం అధికారం కోసం చంద్రబాబు బస్సుయాత్ర, తండ్రికోసం లోకేష్ పాదయాత్ర చేస్తున్నారే తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రంలో జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం ద్వారా 90 శాతం మంది ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని పాలనను హర్శిస్తున్నారని, తిరిగి అధికారంలోకి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే పట్టం కడ్తారని ఇది యావత్ రాష్ట్రంలోని ప్రభుత్వ పథకాల వల్ల లబ్దిపొందిన ప్రజలే చెప్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు ఏకమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించలేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల అశీస్సులు వారి మన్ననలు మెండుగా ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, రాజుపాళెం మండల కన్వీనర్ వెలవలి నారాయణరెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, పోసాభాస్కర్, వెలవలి శేఖర్‌రెడ్డి, రాజుపాళెం జడ్పీటీసీ అంజనాదేవి, కోనేటిసునంద తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



29న సీపీఐ, సిపిఎం ప్రదర్శన సభ

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచారభేరి నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈనెల 29 న కడప నగరంలో ప్రదర్శన, సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ, సీపీఎం కడప నగర కార్యదర్శులు వెంకటశివ, రామ్మోహన్ తెలియజేశారు. సోమవారం నాడు కడప నగరంలోని సిపిఎం కార్యాలయంలో ప్రచార బేరి ప్రదర్శన, సభా కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న సాయంత్రం 5 గంటలకు కడప మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు వద్ద నుండి ప్రదర్శన ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు కడప ఐటిఐ సర్కిల్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. ముఖ్య అతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ వి.ఉమా మహేశ్వరరావు, సిపియం జిల్లా కార్యదర్శి గంగణపల్లి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర పాల్గొంటారని తెలిపారు. . అనేక మతాల, కులాల, భాషల, సంస్కృతులతో కూడిన భారతదేశం ఈ మతో న్మాద విద్వేషపు మంటల్లో మాడి మసైపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి దేశభక్తుడిపైనా ఉంది. 29న జరిగే బహిరంగ సభలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పారుక్ హుస్సేన్, చంద్రారెడ్డి, ఓబులేసు, సిపిఐ సహాయ కార్యదర్శి బాదుల్లా, మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, భాగ్యలక్ష్మి, రాజామని, నారాయణ, వలరాజు, సునీల్ తదితులున్నారు.

నేత్రదానం చేసిన కుళాయిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని రాజారెడ్డికాలనీలో దేవిరెడ్డి కుళాయిరెడ్డి (85) తన నేత్రాలను దానం చేశారు. ఆయన ఆదివారం రాత్రి మరణించడంతో భార్య అచ్చమ్మ, కుమారులు నాగిరెడ్డి, కుమార్తెలు శివలక్షుమ్మ, లక్ష్మిదేవి, అలివేలిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు వర్తమానం పంపారు. దీంతో ఆయన నేత్రనిధి టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుడి స్వగృహం వద్దకు వెళ్లారు. అక్కడ కుళాయిరెడ్డి పార్థివ శరీరం నుంచి కార్నియాలను సేకరించి వాటిని హైదరాబాద్ అగర్వాల్ ఆసుపత్రికి పంపిణనట్లు రాజు వెల్లడించారు. సన్నిహితులు, బంధువులు, ఎవరైనా మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయదలచుకున్న వారు 9966509364,7093204537 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. నేత్రదానం కోసం సహకరించిన కుటుంబ సభ్యులు, బంధువులకు అభినందనలు తెలిపారు.

ఎక్కడా లేని విధంగా చికెన్ ధరలు

విశాలాంధ్ర - కొండాపురం: కొండాపురంలో ఉన్న చికెన్ ధరలు రాష్ట్రంలో ఎక్కడ ఉండవని ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ శోభన్ బాబును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బయట బహిరంగ మార్కెట్‌లో చికెన్ ధర కిలో రూ.170 ఉండే కొండాపురంలో మాత్రం కిలో రూ.230గా విక్రయదారులు సిండికేట్‌గా ఏర్పడి వినియోగ దారులను మోసం చేస్తున్నారని, అదేవిధంగా తూకంలో మోసం చేస్తున్నారని వివరించారు. మటన్‌షాప్ వారు కూడ ఎలాంటి నాణ్యత, శుభ్రతలేకుండా విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. వీటి వ్యర్థాలు ఊరికి మధ్యలో ప్రధాన రహదారి ప్రక్కనే కల్వర్ట్ వద్ద పడేయడంతో వాటి నుండి వచ్చే దుర్వాసనలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, నాగేంద్ర, సునీల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ యూనిట్-2 స్పెషల్ క్యాంపును సోమవారం నిరంజన్ నగర్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ సేవ చేయుటకు విద్యార్థులకు చక్కని అవకాశమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు చేసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ అంకాల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజసేవ చేయుటకు ఎన్ఎస్ఎస్ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుభ్రత పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర- చెన్నూరు : చెన్నూరు మండ లంలో బయనపల్లె గ్రామ పంచాయతీ జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించ డం చాలా సంతో షకరమని ఎంపీడీ వో సురేష్‌బాబు, గ్రామ సర్పంచ్ తుంగా చంద్రయాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ విజయరామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి చేతుల మీదుగా అవార్డు కాపీని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మొదటిస్థానాన్ని సాధించడం సంతోషకరమని పంచాయతీ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. అలాగే మండల సభాభవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల సర్పంచ్‌లసంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాలే పట్టుకొమ్మలని ఆనాడు గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని సాధించాలంటే గ్రామాల స్థాయి నుండి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ముమ్మడి సుదర్శన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, కోఆప్షన్ మెంబర్ వారీఫ్, సూపరింటెండెంట్ శకుంతల, పంచాయతీరాజ్ ఏఈ మురళీ, పంచాయతీ కార్యదర్శులు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏప్రిల్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించామని ఉపముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాష అన్నారు. 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించడం జరిగింది. ప్రజలు తమ భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై వారి అభిప్రాయాలను ప్రజా మద్దతు నమోదు చేసాం. మధ్యంతర ఫలితాల నివేదికను మీడియా ముఖంగా వెల్లడిస్తున్నాం. మెగా సర్వేలో వస్తున్న ఫలితాలు ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలోని తొలి 15 రోజుల్లో కోటి కుటుంబాలు పాల్గొనగా.. సీఎం జగనన్న పాలనకు మద్దతుగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయి. మెగా సర్వేలో భాగంగా కడప నియోజకవర్గంలో 85 వేల గృహాల్లో కుటుంబాలను సందర్శించాము.. రాబోయే రోజుల్లో మిగిలిన వాటిని సందర్శించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలోని మొత్తం 1.65 కోట్ల కుటుంబాలను 100 శాతం కుటుంబాలను సందర్శించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యం. సీఎం జగనన్న పాలనలో అక్కడి ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశ్యంతో వైఎస్సార్ సీపీ ముందుకు వెళుతోంది. ఈ రోజు మెగా సర్వేలో వచ్చిన అద్భుత ఫలితాలు.. ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందన గురించి మీకు తెలియజేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. సీఎం జగనన్నపై ప్రజలకు ఉన్న నమ్మకం మాటల్లో చెప్పలేనిది...ప్రజల నుంచి అపూర్వఆదరణ లభిస్తోంది. ఈమెగా పీపుల్స్ సర్వేకు క్షేత్రస్థాయిలో వస్తున్న స్పందనతో ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయి. ప్రతి నెలా 1వ తేదీన పింఛను పొందుతున్న వృద్ధుల ఆశీస్సుల్లో ఇది కనిపిస్తుంది. అమ్మ ఒడి కృతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న తల్లుల చిరునవ్వుల్లో ఇది కనిపిస్తుంది. తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు సీఎం జగనన్న సారథ్యంలో ఆర్థిక సాయం అందుకున్న వ్యాపారుల ఆత్మవిశ్వాసంలో కనిపిస్తుంది. జగన్ ప్రభుత్వ విదేశీ దీవెన పథకం కింద విదేశాల్లో డిగ్రీ పట్టా పొందే అవకాశం యువతరం కళ్లలో ఇది కనిపిస్తోంది... సొంతింటి కలను బాధ్యతగా భావించి పేద ప్రజల కోసం ప్రభుత్వం నెరవేరుస్తున్నప్పుడు నిజమైన అభివృద్ధి అంటే ఏమిటో మీకు అర్థమవుతుంది. ఇదే నిజమైన అభివృద్ధి అని, కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా 79 లక్షలకు పైగా మిస్డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా ప్రజలు సీఎం జగనన్న పై తమ విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర-వేముల: ప్రజా సంక్షేమమే ముఖ్య మంత్రి జగనన్న ధ్యేయమని కాలుష్య నియంత్రణ మండలి బోర్డు రాష్ట్ర డైరెక్టరు మరకా శివకృష్ణారెడ్డి వెల్లడించారు. వేముల మండలం రాచకుంటపల్లె గ్రామంలో సోమవారం వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మా భవిష్యత్ నువ్వే జగన; మా నమ్మకం నువ్వే జగనన్న అన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కలియ తిరిగి, సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అర్హులందరకీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అంశమై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, కార్మిక వర్గాలు ఇలా అందరికీ సంక్షేమ పథకాలు దరిచేరడంతో అందరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నవరత్నాలకు దేశ వ్యాప్తంగా విశేష స్పందన వస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి మాజీ సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లకు మతి భ్రమించిందన్నారు. జగన్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు, లోకేష్ వంటి కుటిల రాజకీయ నాయకులు దుష్టపన్నాగాలను ప్రజలు తిప్పికొడతారన్నారు. ఏది ఏమైఆన జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వైసీపీ ఎంపీటీసీ మరకా మల్‌రెడ్డి, మరకా వెంకటనారాయణ, రమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనకే జైకొడుతున్న జనం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ పాలనకే జనం జైకొడుతున్నారని 20వ వార్డు కౌన్సిల ర్ శ్యామలాదేవి అన్నారు. పట్టణ పరిధిలోని బేతేల్ చర్చి ప్రాంతంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలల్లో జగనన్న స్టిక్కర్ అతికించారు. అనంతరం శ్యామలాదేవి మాట్లాడుతూ నాలుగేళ్ల వ్యవధిలో ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాయన్నారు. జగన్ ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టి నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనవి విధంగా వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దీంతో ముఖ్యమంత్రి జగన్‌కు దేశ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందన్నారు. అందుకే జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం అన్న కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని వారు వెల్లడించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నరసారెడ్డి, జెసిసి చంద్రమౌళి, సచివాలయ కన్వీనరు ప్రదీప్, వాలంటీరు హేమలత, గృహ సారధి నరేంద్ర పాల్గొన్నారు.

నందిపల్లికి స్నేహపూర్వక పంచాయతీ అవార్డు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం నందిపల్లి గ్రామ పంచాయతీకి పిల్లల స్నేహపూర్వక అవార్డు లభించింది. జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీగా పురస్కారం రావడం పట్ల సర్పంచు మారం సులోచనమ్మ, వార్డు సభ్యులు, గ్రామ స్థులు హర్షం వ్యక్తంచేశారు. అరుదైన ఈ అవార్డును సోమవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టరు విజయరామరాజు చేతుల మీదుగా సర్పంచు సులోచనమ్మ అందుకున్నారు. సులోచనమ్మ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ చెప్పినట్లు దేశానికి పల్లెటూళ్లే పట్టుకొమ్మలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నందిపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పడటం, ఏర్పడిన అనతికాలంలోనే ఉత్తమ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. ఈ అవార్డు లభించిందుకు ముక్య మంత్రి వైఎస్ జగన్, కడపెంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. అదే విధంగా మున్ముందు నందిపల్లి గ్రామ పంచాయతీని ఆరోగ్యవంత మైన గ్రామంగా, హరిత, స్వచ్ఛత స్వయం సమృద్ధి, మహిళా స్నేహపూర్వక పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని సులోచనమ్మ వెల్లడించారు.

సుపరిపాలన అందించేందుకే పంచాయతీరాజ్ వ్యవస్థ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : గ్రామస్థాయి నుంచి పరిపాల అందించేందుకే పంచాయతీరాజ్ ఏర్పడినట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో రెడ్డయ్య అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కానీ ఎంపీడీవో ఆఫీస్‌లో 73వ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భం గా ఎంపిటిసిలకు పంచాయతీ సేవలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయత్‌రాజ్ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేసిన ఉద్దేశంతోనే ఈ వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

దేవాదాయశాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేని దేవాదాయశాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ జిల్లా కో ఆర్డినేటర్ జనార్దన్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించలేని అసమర్థ ప్రభుత్వమన్నారు. సామాన్య భక్తులను వదిలి విఐపిల సేవలలో దేవాదాయ శాఖ అధికారులు తరించడం సిగ్గుచేటు అన్నారు. ప్రముఖపుణ్యక్షేత్రమైన అప్పన్న ఆలయానికి రెగ్యులర్ కార్యనిర్వాహనాధికారిని నియమించలేని దౌర్భాగ్యస్థితి లో ప్రభుత్వం. ప్రభుత్వబాధ్యతా రాహిత్యంతోనే భక్తులకు కష్టాలు అని కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన అధికారులను తక్షణం సస్పెండ్ చేయా లన్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులపై పోలీసులు చేయి చేసుకోవడం దారుణమని రాష్ట్రంలో దేవాదాయ శాఖను భ్రష్టు పట్టించారన్నారు. ఆలయాల ఆదాయం పై ఉన్న శ్రద్ధ భక్తుల సౌకర్యలపై లేకపోవడం దురదృష్టకరమన్నారు.

హత్యకేసులో ముద్దాయిల అరెస్టు

48 గంటల్లో మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు- వివాహేతర సంబంధమే హత్యకు కారణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అర్బన్ పోలీసులు 48 గంటల్లో ఓ మిస్సింగ్ కేసును ఛేదించి ఉన్నతాధికారులచే ప్రశంసలు పొందిన ఘటనకు సంబందించిన కేసులో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. వివాహేతర సంబంద నేపథ్యంలో హత్యకు దారితీసిన ఉదంతంపై సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో జమ్మలమడుగు డీఎస్పీ ఎన్.నాగరాజు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆ మేరకు మండల పరిధిలోని చిర్రాజుపల్లె గ్రామానికి చెందిన మాధవరెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొద్దు మురళి అనే వ్యక్తి గత 25 రోజులుగా కనిపించడం లేదని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా పోలీసులు చిలమకూరు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్న విషయాన్ని సింగన్నగారి శేఖర్ తెలుసుకొని వీఆర్ఓ మునెన్న వద్ద హాజరైనట్లు తెలిపారు. తాడిపత్రి మండలం వంగనూరు గ్రామానికి చెందిన గొద్దు మురళి ఇక్కడ కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్న నేపథ్యంలో శేఖర్ కుటుంబంతో మురళికి పరిచయం ఏర్పడిందని డీఎస్పీ వివరించారు. ఆ క్రమంలో గొద్దు మురళి శేఖర్ భార్యతో చనువుగా ఉంటూ సహజీవనం కొనసాగించాడని ఆయన తెలిపారు. ఆ క్రమంలోనే హతుడు మురళి శేఖర్ కుటుంబాన్ని తన స్వగ్రామమైన వంగనూరుకు తరలించినట్లు తెలిపారు. సుమారు ఆరేళ్ల క్రితం వంగనూరు గ్రామంలోని మురళి సోదరుడు గ్రామస్తులు శేఖర్ కుటుంబాన్ని గ్రామం నుండి బయటకు పంపించారు. తిరిగి చిలమకూరు చేరుకున్న శేఖర్ కుటుంబంతోనే మురళి కూడా ఉన్నాడు. గత పది నెలలుగా శేఖర్ భార్య సమీప బంధువైన తలారి అశోక్‌తో సన్నిహితంగా ఉండడాన్ని మురళి జీర్ణించుకోలేకపోయారు. ఈ క్రమంలో శేఖర్, అతని భార్యను మురళీ తరచూ తిడుతూ అవమానపరిచాడు. ఈ నేపథ్యంలో మురళిని అడ్డు తొలగించుకునేందుకు అతడిని హత్య చేయాలని శేఖర్, అశోక్ ఒక పథకం రచించారు. ఆ మేరకు గత మార్చి నెల 26వ తేదీన ఉదయం 5గంటలకు చిర్రాజుపల్లె సమీపంలోని తుమ్మల బావి వద్ద మాటు వేశారు. కొద్దిసేపటికి చిలమకూరు వైపు నుండి వస్తున్న మురళిని వెనుకవైపు నుండి కట్టెతో మెడపై కొట్టి అనంతరం మురళి గొంతుపై కాలు వేసి తొక్కి హత్య చేశారు. మురళి మృతదేహాన్ని ఇరువురు మోసుకెళ్లి కొద్దిదూరంలోని చీకిచెట్ల వనంలో ఉంచారు. శేఖర్ స్వతహాగా బొగ్గుల వ్యాపారి కావడంతో పేర్చిన కట్టెలపై మురళి మృతదేహాన్ని పడేసి డీజల్ చల్లి నిప్పంటించారు. కాగా హత్యకు సంబంధించి చిన్నన్న గారి శేఖర్, తలారి అశోక్‌లను అరెస్టు చేశామని ఈ హత్యకు శేఖర్ భార్య ప్రవర్తనే కారణమైనందున ఆమెను కూడా అరెస్టు చేయాల్సి ఉందన్నారు. కాగా హత్య కేసులో నిందితులతో పాటు ఒక మోటారు సైకిల్, హత్యకు ఉపయోగించిన కట్టెతో పాటు శవాన్ని కాల్చిన స్థలంలో కాలిన ఎముకలు, నోటిపళ్ల అవశేషాలు, ఒక తాళంచెవిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజు పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు. సమావేశంలో సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

ఏకో పార్కు అభివృద్ధికి ఎమ్మెల్యే రాచమల్లు రూ.కోటి విరాళం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణ సమీపంలోని ఎర్రగుంట్ల రోడ్డులో గల రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏకో పార్కు అభివృద్ధి కొరకు అటవి శాఖ, పార్కులోకి విచ్చేయుచున్న వాకర్స్ అసోసి యేషన్ మరియు బ్యాడ్మింటన్ అసోసి యేషన్ వారితో సోమావారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సమావేశం అయ్యారు. పార్కుకు కావలసిన వసతుల కొరకు దాదాపు రూ. 1కోటి ఖర్చుతో ఇక్కడికి వచ్చే ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలతో కూడిన అంశాలను డీఎఫ్ఓ సందీప్‌రెడ్డి, డిప్యూటి డీఎఫ్ఓ దివాకర్‌లు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే మొదటి విడతగా రూ.50లక్షలు, ఆ పనులు పూర్తి అవ్వగానే రెండో విడతగా మరో రూ.50లక్షలు ఇస్తామని తెలిపారు. పార్కుకు వచ్చేవారిని ఎవ్వరిని అడగవద్దని సూచించారు. పార్కులో సుందరకరమైన చెట్ల పెంపకం పెంచాలని కోరారు. అదేవిధంగా నీటి కొలను ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. వ్యాయామ శాల, రకరకాల పూలచెట్లు ఎక్కువగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, టౌన్‌బ్యాంక్ ఉపాధ్యక్షుడులు మహమ్మద్ గౌస్, అటవిశాఖ అధికారులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధికారులకు పురస్కారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న మడల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, సూపర్నెంట్(ఏఈ) రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రావులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా అధికారుల ఆదేశాలతో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు చేతులమీదగా ఉత్తమ అధికారులకు బ్రహ్మంగారి మఠంలో మండల పరిషత్(ఎంపీడీఓ) కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు వైఎస్సార్ జిల్లా అధికారుల చేతులమీదుగా పంచా యతీరాజ్ శాఖ అధికారులు పురస్కారం అందుకున్నారు. ఈ సంధర్భంగా మండల అభివృద్ధి అధికారి, డీఎల్‌డీఓ వెంగ ముని రెడ్డి మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ అధికారులకు అందు బాటులో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తుండటంతో అధికారులు గుర్తించి జిల్లా అధికారులు పురస్కారం పత్రాన్ని అందించడం తనకు గర్వకారణంగా ఉందని, ఆఫీసులో పని చేస్తున్న వాటి ఉద్యోగస్థులు ఆఫీస్ సూపర్నెంట్ (ఏఈ) రామాంజి నేయులు, ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జునరావు కూడ పురస్కార పత్రాన్ని అందించడంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని మైదుకూరు రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ లో 56వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని వ్యాపారుల వద్దకు తిరుగు తూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4సంవత్సరాలు అవుతున్న ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, రాష్ట్రాభివృద్ధి జరిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని అన్నారు. వ్యాపారస్థులు కూడ ఈ ప్రభుత్వంలో ఆర్థికభారం తప్పడం లేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే శరీరపుష్టి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : క్రిమిసంహారక మందులు లేకుండా చిరుధాన్యాలు పండిస్తారని దాంతో ఆరోగ్యం పుష్టిగా ఉంటుందని ఏఈఓలు ప్రభాకర్‌రెడ్డి, భాను అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కాశీ విశ్వేశ్వర దేవాలయం నందు మండల వైసీపీ నాయకుడు సిద్దవటం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలుకూరి భాస్కర ఏర్పాటు చేసిన అన్నప్రసాదానికి ముఖ్య అతిథులుగా హాజరై పేదలకు, యాచకులకు, సాధువులకు, సన్యాసులకు అన్నప్రసాదం వితరణ చేశారు. వారు మాట్లాడుతూ సిరిధా న్యాల మీద పెద్దగా నీటి అవసరం లేదని ఇవి ఎక్కడ పడితే పండుతాయని దీనిపై రసాయన మందు లు వాడరని ఇవి చాలా మంచి ఆహారమని ప్రతి ఒక్కరు ఈ రాగిసంగటి, చెన్నక్కాయల పచ్చడి తినడం వలన ఆరోగ్యం పుష్టిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు కట్టా సుబ్బరాయుడు, విశాలాంధ్ర విలేకరి గుండ్రాతి మహేశ్వ రయ్య, కాంట్రాక్టర్ బూర్సువెంకటేష్, వంటమాస్టర్ రమణ, గంగులయ్య, పాల్గొన్నారు.

మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా దక్షిణామూర్తి నియామకం

విశాలాంధ్ర-కాశినాయన : కడప జిల్లా కాశినాయన మండల తహాశీల్దార్ కార్యాల యంలో ఆర్ఐగా పనిచేస్తున్న రమణను బ్రహ్మంగారి మఠం తహాశీల్దార్ కార్యాలయం ఆర్ఐగా డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యూటేషన్‌పై పని చేస్తున్న దక్షిణామూర్తిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు వారు రేపో, మాపో ఎవరివారి స్థానాల్లో భాధ్యతలు చేపట్టనున్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడు:ఎంపి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి

బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడని, గొప్ప పరిపాలన దక్షత కలిగిన చక్రవర్తిగా సంగీత, సాహిత్యాలను విస్తృతంగా ప్రోత్సాహించాడని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.సోమవారం మదనపల్లె బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో మదనపల్లె మల్లికార్జున సర్కిల్ వద్ద శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్ బాష, చింతల రామచంద్రారెడ్డి, ఆరణి శ్రీనివాసులు, టిటిడి బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మానోజా రెడ్డి, వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి, బోయకొండ గంగమ్మ దేవస్థాన ఆలయ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, సభ్యుల ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషలకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన సభను ఉద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు మహా చక్రవర్తి అని, అన్ని కులాల వారికి సమ న్యాయం చేశాడని తన వద్ద వున్న 8 మంది కవులు ఒక్కొక్క కులానికి చెందిన వారని వివరించారు. ఎన్నో ఏళ్ల గడచిన ఆయన ఖ్యాతి దశ,దిశల నిలిచిపోయిందన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు చూపిన బాటలో నడుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి సంక్షేమ పథకం ప్రతిఒక్కరికి అదేవిధంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

పంచాయతి రాజ్ వ్యవస్థను పట్టిష్టం చేద్దాం:ఎంపీడీఓ

విశాలాంధ్ర-పీలేరు:- పంచాయతి రాజ్ వ్యవస్థను పట్టిష్టం చేయుటకు సన్నద్ధం అవుతామని పీలేరు ఎంపీడీఓ మురళి మోహన్ రెడ్డి అన్నారు.సోమవారంస్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మురళి మోహన్ రెడ్డి మాటలాడుతు ప్రతి సం ఏప్రిల్ 24 న పంచాయతి రాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుపుకొంటారు. జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవాన్ని జాతీయ స్థానిక స్వపరిపాలన దినంగా పిలుస్తారు. పంచాయతి రాజ్ వ్యవస్థ ను 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992 సం నందు స్వాగతించడం జరిగినదని తెలిపారు. స్థానిక పాలన వ్యవహారాలను సమర్థవంతముగా నిర్వహించటకు తోడ్పడే సంస్థలను స్థానిక ప్రభుత్వాలు అన్నారు.గ్రామ స్వరాజ్యమే రామరాజ్యం అని గాంధీ కలలు ను సాకర్యము చేయడానికి భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 40పంచాయతి రాజ్ సంస్థల్ని ఏర్పాటు చేయాలని పేర్కొంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ,ఏ ఈ లు,పంచాయతీ ఈఓ,వైసీపీ నాయకులు ఉదయ్ తతితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దు:తాహాశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం లోని వివిధ ప్రాంతాల నుండి రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఆఫీసుకు వచ్చే వారి సమస్య లను జాగ్రత్తగా పరిశీలించి విచారించి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తాహాశీల్దారు బి రామమోహన్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సోమవారం తాహాశీల్దారు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాద భూ సమస్యల పట్ల ఆచితూచి అడుగులు వేయాలన్నారు.జనాలు అటుపోయి,ఇటుపోయి మన మెడకే చుడతారన్నారు.ప్రతి సమస్య పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా నిఘా ఉంచాలన్నారు.ప్రజలను ఆఫీసు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే సమస్య పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు మానస, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మండల సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, విఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి:సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : నిత్యావసర ధరలు తగ్గించాలని గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్ట్ పూర్తి చేసి కోడూరు రాజంపేట నియోజక వర్గాలకు త్రాగు నీరు అందించాలని కొన్ని రకాల అనారోగ్య కారణాల వలన చాలామంది ఆరోగ్య నిమిత్తం ప్రైవేట్ హాస్పిటలకు పోవడం జరుగుతుంది. అక్కడ వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని బట్టి డాక్టర్లు మందులు ఇవ్వడం జరుగుతుంది అయితే ఈ ఆరోగ్య నిమిత్తం కొనవలసినటువంటి మందులకు వ్యక్తులు నెలకు వేల రూపాయల్లో ఖర్చు చేయాల్సినటువంటి బాధాకరమైన పరిస్థితి ఏర్పడుతుంది అని జిల్లా రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ అన్నారు. పేద మధ్యతరగతి వ్యక్తులు అదేవిధంగా పేద మరియు మధ్య తరగతి వృద్ధ దంపతులకు ఈ ఆరోగ్య నిమిత్తం కొనేటటువంటి మందుల ధరలు తలకు మించిన భారం అవ్వడంతో అందుకోసం అప్పులు చేసి వడ్డీలు కూడా కట్టాల్సినటువంటి పరిస్థితి ఎంతోమంది ఎదురుకోవడం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ఈ ఆరోగ్య నిమిత్తం కొనేటటువంటి మందులపైన పేటెంట్ హక్కులు కలిగివున్నది. మందుల పై కూడా 90% రాయితీ ఇచ్చిపేద మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని కోరడమైనది నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

పేదరికం లేని సుస్థిర పాలన అందించడమే గ్రామ పంచాయితీల లక్ష్యం

అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పేదరికం లేని సుస్థిర పాలన అందించడమే గ్రామ పంచాయతీల లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్యలు పేర్కొన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎంపీడీవో సభాభవనంలో ఉత్తమ సర్పంచ్లుగా ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలను అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలల్లో శానిటేషన్, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హెల్తీ పంచాయితీగా తీర్చిదిద్దడంతో పాటు, బాల్య వివాహాల నిర్మూలన వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులతో కలిసి నిర్మూలించాలన్నారు. ప్రజల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా గ్రామ పంచాయతీల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలపై పంచాయతీ సర్పంచ్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, నాగలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలు పటిష్టంగా పనిచేయాలి :ఎంపీడీవో

విశాలాంధ్ర-రామాపురం : గ్రామ సచివాలయంలో పనిచేసే సిబ్బంది ప్రజలకు ఉపయోగపడే పనులను పటిష్టంగా పనిచేయాలని ఎంపీడీవో హైదరాబాద్ అన్నారు. స్థానిక ఎంపీడీవో భవనంలో సోమవారం పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సచివాలయం కొచ్చే ప్రజల సమస్యలను వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ఒకవేళ మీ ద్వారా పరిష్క పరిష్కారం కాకపోతే మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులు. తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఉషారాణి .ఏవో శివశంకర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్పంచుల కృషి మరవలేము:వైస్ ఎంపిపి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : మండలంలోని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన గ్రామపంచాయితీ సర్పంచుల కృషి మరవలేమని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కొనియాడారు.జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 వ రాజ్యాంగం అమలులోకి వచ్చి 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సర్పంచులను ప్రశంసిస్తూ అవార్డులను, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించామన్నారు.ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు, మండలాధ్యక్షురాలు సింగమాల గంగాభవాని, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు,ఉప సర్పంచ్ తోట శివసాయి తదితరులు పాల్గొని సర్పంచులు అవార్డులను ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా అభినందించారు.సర్పంచుల కృషిని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లు సర్పంచులు, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని సర్పంచులను ప్రశంసించారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం : ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులును సీఎం జగన్ తీసుకువచ్చారని ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. లక్కిరెడ్డిపల్లె లో రూ.7 కోట్ల నిధులుతో నిర్మాణాలు పూర్తయిన 30 పడకల ఆసుపత్రి భవనాలను సోమవారం ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ విద్య,వైద్య రంగాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదవానికి ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కళ్ళ ముందర అభివృద్ధి పనులు సాకారం అవుచుండడం సంతోషంగా ఉందన్నారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలోరాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పోరేట్కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలును నిర్మించడం జరుగుతోందన్నారు. రాయలసీమలోనే తొలిగా 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలును పూర్తిచేసుకుని ప్రారబించుకోవడం హర్షదాయకమన్నారు. నాడు-నేడు తో ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. త్వరలో రాయచోటి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రారంబోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లకు లక్కిరెడ్డిపల్లె లో వైఎస్ఆర్ సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, వైద్యులు ఘన స్వాగతాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ చైర్మన్ షాజహాన్, గంగమ్మాలయ చైర్మన్ నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఆసుపత్రి సూపరింటెంట్ నీలోఫర్ బేగం, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బిజెపిని తరిమికొడదాం

సుండుపల్లె ప్రచార బేరి లో సిపిఐ-సిపిఎం పిలుపు

విశాలాంధ్ర-సుండుపల్లె : దేశవ్యాప్తంగా వామపక్షాలు ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా దేశంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన కొనసాగిస్తున్న బిజెపిని తరిమికొట్టాలని దేశవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారబేరిలో భాగంగా సోమవారం ఉదయం సుండుపల్లె ప్రాంతంలో కృష్ణానగర్ నుండి వశిష్టస్కూల్ వరకు ప్రచార బేరి నిర్వహించిన సిపిఐ సిపిఎం నాయకులు. సుండుపల్లె మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు పిఎల్ నరసింహులు శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందని లేకుంటే మనందరి భవిష్యత్తూ చీకటిమయమె పోతుంది. మోడీ - అమిత్ షాల నాయకత్వంలో బిజెపి-ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండవలసిన ప్రజలసుధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నది. మరోవైపు అదానీ, అంబానీలాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నది. గ్రామీణ పేదలకు ప్రాణాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం అటకెక్కించింది. మహిళలకు రక్షణ లేకపోగా దాడులు, అత్యాచారాలు పెద్దయెత్తున పెరిగాయి. దళిత, గిరిజన ప్రజలు సంక్షేమానికి, సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారు. కుల విద్వేషం, పెత్తందారీతనం, మనువాద శక్తుల అండతో పేట్రేగిపోతున్నాయి. అనేక మతాల, కులాల, భాషల, సంస్కృతులతో కూడిన అందమైన భారతదేశం ఈ మతోన్మాద విద్వేషపు మంటల్లో మాడి నుసైపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతీ దేశభక్తుడిపైనా ఉందని సిపిఐ సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. మరోపక్క రాష్ట్రంలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెందాల్సినటువంటి ప్రత్యేక హెూదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ పోలవరం నిర్మాణము విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని అని గాని కేంద్ర ప్రభుత్వంతో కనీసం మాట్లాడకుండా రాష్ట్రానికి సంబంధించిన కనీస హక్కులను కూడా నోరు మెదపకుండా కేంద్ర ప్రభుత్వం అడక్కుండా మౌనం పాటిస్తూ నేడు జగనే నా నమ్మకం అని చెప్పుకోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు, అఖిలభారత యువజన సమాఖ్య మండల అధ్యక్షులు ఏకిల అరుణ్, లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, సోషలిస్టు పార్టీ నాయకులు పల్లం నాగేంద్ర, అఖిల భారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి అఫ్రీద్, యువజన నాయకులు గనీంద్ర, నవీన్, మల్ రెడ్డి,మల్లికార్జున నాయుడు, రైతు సంఘం నాయకులు రాజానాయక్, పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూమి ఒక్కరిది ... భూ నష్ట పరిహారం మరొక్కరికి

భూ హక్కు లేని వ్యక్తికి నష్టం పరిహారం కట్టబెట్టిన విఆర్వో

విశాలాంధ్ర-మదనపల్లె: భూమి ఒక్కరిది అయితే భూ నష్ట పరిహారం మరొక్కరికి రావడం లో విఆర్వో ప్రవీణ్ కీలక పాత్ర పోషించాడు.గత ఎన్నో నెలలుగా భూ హక్కు దారులు తమ భూమికి వన్ బి చెయ్యమని బతిమిలాడుకుం టున్న పట్టించుకోని విఆర్వో ప్రవీణ్ భూ నష్ట పరిహారం కోసం సంబంధం లేని వ్యక్తులతో కలిసి వారి పేరుతో వన్ బి సృష్టించి 3,62,153 రూపాయలను స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.మదనపల్లి రూరల్ మండలం కొత్తవారిపల్లి పంచాయతీ కి చెందిన ఒంటిమిట్ట గంగయ్య కు సిద్దయ్య, బుద్దన్న,వెంకటప్ప లు సంతానం..బుద్దన్న, వెంకటప్ప లిద్దరు తన అన్న అయిన సిద్దయ్య కు 1972 లో ఎకరా 1.4 సెంట్లు భూమి రాశి ఇచ్చారు..1974 లో సిద్దయ్య సర్వే నెంబర్ 616/1-లో చెంగన్న కుమారుడు ఒంటిమిట్ట వెంకటప్పకు 22 సెంట్లు అమ్మడం జరిగింది..మరో సర్వే నెంబర్ 1182 లో 36 సెంట్లు అమ్మాడు. ఒంటిమిట్ట వెంకటరమణ కు చెందిన భూమి రోడ్డు విస్తరణ లో భాగంగా తన భూమి కోల్పోయినట్లు రికార్డ్ ప్రకారం గా తెలుస్తోంది.. వెంకటరమణ కు రోడ్లు రవాణా శాఖ, రెవెన్యూశాఖ అధికారులు సైతం రోడ్డు విస్తరణ లో భూమిని కోల్పోతున్నందున భూ నష్ట పరిహారం అందించడం జరుగుతుందని నోటీస్ ను జారీ చేశారు. పట్టా బుక్ ఉండి తమ అనుభవం లోనే ఉన్న భూమికి 1 బి చేసుకుంటే భూ నష్ట పరిహారం అందించడం జరుగుతుందని ఈ ఏడాది ఫిబ్రవరి ఆరో తేదీన అధికారులు నోటీస్ ను అందించారని భూ హక్కు దారులు వెంకటరమణ , శేఖర్ లిద్దరు విలేకరులకు తెలిపారు.. అప్పటి నుంచి విఆర్వో ప్రవీణ్ వద్ద కు పలుమార్లు వెళ్లిన 1 బి చెయ్యకుండా నిర్లక్ష్యంగా మాట్లాడడం ,కొద్దీ రోజుల తర్వాత మళ్ళీ రా చేస్తానని తిప్పుకోవడం జరిగింది.. బుద్దన్న కు ముని వెంకటప్ప కుమారుడు ఉన్నారు.. ముని వెంకటప్ప కొడుకు అయిన వెంకటరమణ పేరుతో 1 బి సృష్టించి భూ హక్కు దారులైన తమకు భూ నష్ట పరిహారం రాకుండా విఆర్వో ప్రవీణ్ చేశాడని బాధితులు వాపోయారు..దొడ్డిదారిన సృష్టించిన 1 బి పత్రాలను రెవెన్యూశాఖ, రోడ్లు రవాణా శాఖ అధికారులకు సమర్పించడం తో ముని వెంకటప్ప పేరు మీద ఈ నెల 13 న 1,81,076 రూపాయలు పడింది..20 వ తేదీన విత్ డ్రా చేశాడు. ముని వెంకటప్ప కుమారుడు వెంకటరమణ పేరు మీద ఈ నెల 10 న 1,80,000 వేలు పడింది. మరుసటి రోజు విత్ డ్రా చేసినట్లు రికార్డ్ చెపుతోంది. .అసలైన భూ హక్కు దారులైన ఒంటిమిట్ట వెంకటరమణ, శేఖర్లకు కాకుండా సంబంధం లేని మరో వెంకటరమణ పేరుతో 1బి సృష్టించి మొత్తం 3,62,153 రూపాయ లను స్వాహా చేసిన వెంకటరమణ, విఆర్వో ప్రవీణ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ యమ్.యస్.మురళి ,జిల్లా కలెక్టర్ గిరిశా లను వారు కోరారు. వెంకటరమణ పేరు మీద1బి తయారు చేసి డబ్బులు కూడా ఖాతాలో జమ అయిన తర్వాత కూడా 1 బి చేసు కుంటే భూ నష్ట పరిహారం డబ్బులు పడతాయని విఆర్వో ప్రవీణ్ ఒంటిమిట్ట శేఖర్ కు నేటికి చెప్పడం కొస మెరుపు. చిప్పిలిలో గృహ నిర్మాణం చేపట్టిన విఆర్వో ప్రవీణ్కు తాపీ మేస్త్రి అయిన ఒంటిమిట్ట వెంకటరమణ ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండడం ఆ చనువు తోనే ఇద్దరు కలిసి డబ్బులు స్వాహా చెయ్యాలని పథకం ప్రకారం కుట్ర చేశారని ఆరోపించారు. తమకు రావాల్సిన భూ నష్ట పరిహారం డబ్బులు స్వాహా చేసిన విఆర్వో ప్రవీణ్ ,వెంకటరమణ లపై చర్యలు తీసుకొని తమ న్యాయం చేయాలని కోరుతున్నారు..ఈ విషయమై విఆర్వో ప్రవీణ్ ను వివరణ అడగ్గా ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదని భూ హక్కు దారులైన వారికి మాత్రమే వన్ బి చేశామని వివరణ ఇచ్చారు.. రైతుల వద్ద నుండి డబ్బులు తీసుకోలేదని వీఆర్వో ప్రవీణ్ తెలిపారు.. ఈ ఆరోపణలలో నిజం లేదని వీఆర్వో ప్రవీణ్ వివరణ ఇచ్చారు.

ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు.లక్కిరెడ్డిపల్లెలో రూ.15 లక్షల నిధులుతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు జరిగిన భూమి పూజలలో ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు. రూ. 5 లక్షలతో పూర్తయిన స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణాలను ప్రారంభిం చారు. లక్కిరెడ్డిపల్లెలో రూ. 15 లక్షలతో కమ్యూనిటీ భవనముకు ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజలు చేయడం, రూ.5 లక్షల నిధులతో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణాలను పూర్తి చేయ దంపై ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలకు లక్కిరెడ్డిపల్లె మైనారిటీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్భాష, ముస్లిం మైనారిటీ నాయకులు ఖలీల్, చాన్బాషా, జాకీర్,కాజా, బాబ్జాన్, సాహెబ్ ,అబ్దుల్ నబీ, కూరగాయలు చాన్ భాషా, సర్కాజి ముక్తియర్, భాష, అల్లా బకాష్, అన్వర్ సాదత్, తన్వీర్, మన్సూర్, వార్డ్ మెంబర్స్ హబివుల్ల,అబ్రార్, ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు.

అలరించినమహాభారత యజ్ఞం

విశాలాంధ్ర-రామాపురం : మండల కేంద్రంలోని రామాపురంలో మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం రెండవ రోజు భీష్ముని జననం. భీష్ముని ప్రతిజ్ఞ. కార్యక్రమాన్ని హరి దాసు తిరుపతి వాస్తవ్యులు డీఎంకే సీతాలక్ష్మి ఆధ్వర్యంలో హరికథలు కళ్ళకి కట్టినట్లు ప్రజలకు అర్థమయ్యే రీతిలో గానం చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచారు. శ్రీ హరికథ కార్యక్రమానికి లక్కిరెడ్డి పల్లె. రామాపురం. వీరబల్లి. రాయచోటి. తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి హరికథను వీక్షించారు.

ఉత్తమ పంచాయతీలుగా గుండ్లచెరువు, పేరంపల్లి, గోరాన్ చెరువు

విశాలాంధ్ర-గాలివీడు: ఉత్తమ పంచాయతీలుగా మండలంలోని గుండ్లచెరువు, పేరంపల్లి, గోరాన్ చెరువు పంచాయతీలను ఎంపిక చేసినట్లు ఎంపిడిఓ శేఖర్ నాయక్ తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు, పరిపాలన వంటి విధానాలు అమలు చేయడంతో సంవత్సరం క్రితం కేంద్ర బృందం గ్రామాల్లో పర్యటించి గ్రామాల అభివృద్ధి,పంచాయతీ పరిపాలన వంటి వాటిపై ఆరతీసి జిల్లా అవార్డులకు సిఫార్సు చేశారు.జాతీయ గ్రామీణ దినోత్సవం సందర్భంగా గుండ్ల చెరువు సర్పంచ్ ఉమా మహేశ్వరి,పేరంపల్లి సర్పంచ్ హరీష్ రెడ్డి,గోరాన్ చేరువు సర్పంచ్ దీప్తి,పంచాయతీ కార్యదర్శిలను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జడ్పీ చైర్మన్ అమర్ నాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి,కొరముట్ల శ్రీనివాసులు,చింతల రామచంద్రారెడ్డి,డీపీవో చేతులమీదుగా అవార్డు లను ప్రధానం చేసి దుశ్శాలువాలతో సన్మానించారు.

చంద్రశేఖర్ను ఘనంగా సన్మానించిన డైరెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉత్తమ పంచాయితీ సర్పంచ్గా ఎంపికై అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న డైనమిక్ లీడర్ కె.బుడుగుంట పల్లి సర్పంచి దార్ల చంద్రశేఖర్ కు వైసిపి నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇసుకపాటి లక్ష్మీనారాయణమ్మ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, సర్పంచులు నాయిని హరికృష్ణారెడ్డి, కోట గుండ్ల గోపి, రాజంపేట డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యు లు బత్తల సుబ్రమణ్యం, కోడూరు గ్రామపంచాయితీ సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, శెట్టిగుంట ఎంపిటిసి షఫీ,దళిత నాయకులు దామర్ల సిద్ధయ్య, డివి రమణ పాల్గొని అభినందించారు.

జగన్ పాలనలోనే మైనారిటీలకు సముచిత గౌరవం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో మైనారిటీలకు సముచిత గౌరవం కల్పించినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మదనపల్లె పర్యటనకు వెళ్తున్న ఆయనను వాల్మీకిపురంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి మైనారిటీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలకు ఉన్నతమైన ఉపముఖ్యమంత్రి పదవి, శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ పదవితోపాటు, నలుగురిని ఎమ్మెల్యేలు, మరో నలుగురిని ఎమ్మెల్సీలు చేయడంతో పాటు 12 మందికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ముగ్గురికి ప్రభుత్వ సలహాదారుల పదవులు, రాష్ట్ర సమాచార హక్కు చట్టం చీఫ్ చైర్మన్ పదవిని ఇచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి, వాల్మీకిపురం, కలికిరి మండలాల వైసిపి కన్వీనర్లు నీళ్ల భాస్కర్, చింతల రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కేశవరెడ్డి , మైనారిటీ నాయ కుడు అబ్దుల్ కలీమ్, నాయకులు వెంకటరెడ్డి, ముని భాస్కర్, రాయుడు, చికెన్ మస్తాన్ , సైఫుల్లా, ఉమర్ సాహెబ్ , నందమూరి బాబు, సాదిక్,సత్యా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా కాప్పల్లి

విశాలాంధ్ర- రామసముద్రం: రామసముద్రం మండ లంలోని కాప్పల్లి పంచాయతీ జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది సోమవారం అన్న మయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో అవార్డును సర్పంచ్ నారాయణమ్మ పంచాయతీ కార్యదర్శి షభీనాలు అందుకున్నారు జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి కలెక్టర్ పిఎస్ గిరీష చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు సర్పంచ్ నారాయణమ్మ పంచాయతీ కార్యదర్శి షభీనాలు తెలిపారు వీరిని శాలువతో ఘనంగాసత్కరించారు

అంకాలమ్మ దేవత కుంభాభిషేకం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మండల కేంద్రంలోని మునే వాండ్లపల్లి పంచాయతీ మురే వాండ్లపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన అంకాలమ్మ దేవత కుంభాభిషేకం జరుగునని ఆలయ ధర్మకర్త సంకు రవికుమార్ (రఘు) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన దేవాలయం ఏర్పాటు చేసి 41 రోజులు అవుతున్నందున రేపు అనగా మంగళవారంఉదయం 6 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమాలు రాత్రి ఎనిమిది గంటలకు అమ్మవారి ఊరేగింపు జరిగిందని ఈ కార్యక్రమానికి భక్తదులు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పీలేరు-చెన్నై బస్ సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రాంత ప్రజల చిరకాల అకాంక్ష ను అర్ టీసీ బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి కృషితో పీలేరు-చెన్నై సర్వీస్ ను ప్రారంభిస్తు వారి కోరికను నెరవేరుస్తు సోమవారం సర్వీస్ ను అట్టహాసంగా ప్రారంభించారు. పీలేరు డిపో నుండి తిరుపతి పుత్తూరు ,పిచ్చా టూరు, నాగలాపురం, ఊతు కోట, పెరియపాలెం మీదుగా చెన్నై కు వెళ్ళుతుందని తెలిపారు. పీలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు,వ్యాపారస్తులు,సాఫ్ట్ వెర్ ఉద్యోగులు, అత్యదునిక వైద్య సౌకర్యం, వెళ్ళేవారికి,కువైట్ కు వెళ్లే ప్రయాణికుల కోసం పీలేరు-చెన్నై (వయా)తిరుపతి సప్తగిరి ఎక్స్ప్రెస్ నూతన సర్వీస్ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బండ్ల కుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి రాము, జి ధనుంజయులు అసిస్టెంట్ మేనేజర్,సుధాకర్ నాయక్ రెడ్డప్ప అనీఫ్ ట్రాఫిక్ సూపర్వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్ ముబారక్, అసోసియేషన్ పీ.ఎస్. ఎం రాజు,సివి రమణ,టి చంద్రశేఖర్ జి గురవయ్య పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా సంఘసముద్రం

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ మండలంలో సంఘ సముద్రం గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎన్నుకోవడంతో సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చేతుల మీదుగా సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి ధ్రువీకర పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉత్తమ పంచాయతీకి ఎన్నుకోవడం సంతోషదాయకమని ప్రజలకు ఎల్లవేళలా తమ సహకారం అందిస్తామని ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి సహో సహకారాలతో గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర మండల కన్వీనర్ ముక్తియార్ అలీ ఖాన్ ఆర్ బి కే చైర్మన్ జయచంద్ర రెడ్డి మాజీ ఎంపీపీ నక్కా చంద్రశేఖర్ సచివాల కన్వీనర్ నాగేంద్రకుమార్ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పాల్గొన్నారు

లోకేష్ని కలిసిన మహేష్

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు జిల్లా ఆదోనిలో పాదయాత్ర నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును రామపురం మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిలింద్ల మహేష్ సోమవారం కలిసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రామాపురం మండలంలో పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్టు మహేష్ తెలిపారు. ఈ విషయంపై నియోజకవర్గ లో టిడిపి పార్టీ వ్యవహారాలపై ఆయన ఆరా తీసినట్టు మహేష్ చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పినట్లు తెలిపారు.

ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం. చిట్వేలి పాత బస్టాండ్లలో ఉండే గణేష్ హెూటల్ (ఓం శివకేశివాయ) సోమవారము హెూటల్ వారు అనాధలకు. యాచకులకు పారిశుధ్య కార్మికుల ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న గణేష్ బామ్మర్ది గిరి కుమారుడు చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ చౌడవరం సురేంద్రారెడ్డి. అధ్యక్షులు కుంభగిరి మునిరావు మానవత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శక పురుషుని శత జయంతి మహోత్సవాలు

విశాలాంధ్ర-పీలేరు: దేశంలోనే మొట్టమొదటిసారి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనార్టీలకు ఆర్థికపరమైన సహకారం అందించే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత రామారావు ఎన్టీఆర్ నఫీస్ అన్నారు.తెనాలి పట్టణంలో నందమూరి బాలకృష్ణ సారధ్యములో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలో జరుగుతున్న శక పురుషుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం,ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై,నటించిన సినిమాలపై,ఆయన రాజకీయ జీవితంపై జరిగే చర్చా కార్యక్రమం తెనాలి కొత్తపేటలోని దేవభక్తుని బాపేశ్వరరావు మెమోరియల్ పెన్షనర్స్ అసోసియేషన్ హాలు లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తలు ఎన్టీఆర్ నఫీస్, గుమ్మడి భావనా చౌదరి ముస్లిముల కోసం ఎన్టీఆర్ పరిపాలన,సంస్కరణలు అనే అంశంపై ప్రసంగించారు.అనంతరం వక్తలు ఎన్టీఆర్ నఫీస్,జానీ,డాన్స్ మాస్టర్ మణికంఠ ను సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, జగన్,దేవిశెట్టి భాస్కర్,ఉప్పు సత్యనారాయణ,కంచర్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ఏర్పాటుకు స్థలం కేటాయింపు

- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బలిజ సేవా సమితి

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహంతో పాటుగా బలిజ కులస్తులకు వీలుగా కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలం కోరిన వెంటనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ వేదికపైనే ఆర్డీఓను పిలిచి కేటాయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బలిజ సేవాసమితి అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, బలిజ సేవా సమితి కార్యవర్గ సభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ భాషలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్ బాష, టిటిడి బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి, బలిజ సంఘం అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్ సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సమితి అధ్యక్షులు బీపీఎల్ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి బాస్కర్, తోట మదనేశ్వర్, భాను ప్రకాష్, మోహన్, సూర్యనారాయణ, రాజ్‌భవన్ రాజా, శ్రీనివాసులు, వేణుగోపాల్, జంగాల శివరామ్ రాయల్, శ్రీనివాసులు, రామాంజులు, శశికాంత్, శ్రీనివాసులు, జయచంద్ర పాల్గొన్నారు.

బలిజ సేవా సమితి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యులు చేయండి

- ఎంపి మిధున్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె: బలిజ సేవా సమితి చేసే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వాటిలో తమను కూడా భాగస్వామ్యులు చేయా లని రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి కోరారు. మదనపల్లె పట్టణ నడిబొడ్డున కాదు రాష్ట్ర నడిబొడ్డున శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం ప్రతిష్ఠించడానికి తాము సిద్ధమే అని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు 20 సంవత్సరాల పాలనలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేసి ఆయన మరణించిన 500 సంవత్సరాల తరువాత కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు సంపాదించారని అన్నారు. మరో వెయ్యి సంవత్సరాలైన శ్రీకృష్ణ దేవరాయలు అందరి హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు.

మేడే ను జయప్రదం చేయాలి

- ఏపీ జేఏసీ అమరావతి ఆందోళనలకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర- మదనపల్లి: ప్రపంచ కార్మిక దినోత్సవం 137 వ మేడే ను అన్నమయ్య జిల్లా అంతటా జయప్రదం చేయాలని, మంగళవారం ఏపీ జేఏసీ అమరావతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపడుతున్న ఆందోళనకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ, సాంబశివ తెలిపారు. సోమవారం మదనపల్లి స్థానిక టీవి రెడ్డి ఎస్టీయు భవన్ లో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 లో అమెరికా చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద 8 గంటల పనిదినాలు కోసం కార్మిక వర్గం పోరాడి ప్రాణత్యాగం చేసి 8 గంటల పనిదినం సాధించుకున్న దనం మేడే ఈ మేడే ఉత్సవాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అంతటా ఘనంగా ఏఐటీయూసీ జెండాలు ఎగురవేసి జయప్రదం చేయాలని వారు కోరారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆనాడు త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను,చట్టాలను రద్దు పరుస్తూ 4 లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్నారని, అవినీతి పరులైన అంబానీ,అదానీల, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.వైసీపీ , టిడిపి పార్లమెంటు సభ్యులు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పై పోరాడాలని కోరారు. అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్స్, స్కూల్ స్వీపర్స్ తదితర స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం

కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదిన జీతాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న అరియర్స్ డిఏ లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ గంగాధర్, సురేష్ కుమార్, సలీం భాష, మస్తాన్, దేవేంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, నరసింహులు,బత్తల వెంకటరమణ, పుల్లయ్య, తంబయ్యశెట్టి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఝరికోన ప్రాజెక్టు కాల్వలు పూర్తయ్యేనా...?

సాగునీటి కోసం రైతులఎదురుచూపులు

విశాలాంధ్ర-సుండుపల్లి : కరువు ప్రాంతమైన మండల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహక ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుంచి పది సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో నిండి మొరవ రావడం ఒక్కసారి మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు. ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు. అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి. కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్తె మిగిలిపోయాయి. ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండుపల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభించారు 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి పది సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వలు లేక ఆయకట్ట రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలాలకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రాయచోటి పట్టణానికి త్రాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు పంపడంతో వెంటనే మంజూరు కావడం జరిగింది. ఇదిలావుంటే రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా హామీలకే పరిమితం కావడం గమనార్హం.

కాలువల నిర్మాణం ఎప్పుడో ...?

అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించుకున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి. 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు. రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే ఝరి కోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది. కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్ల పేరుతో తీసుకెళ్లిపోయారు. దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచిపోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలో చాలాగ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరు కుంటున్నారు.

పద్మవ్యూహాన్ని.. తలపిస్తున్న ట్రాఫిక్.!

- లైసెన్సు లేకుండానే రోడ్లపైకి
- ట్రాఫిక్ కు తీరని అంతరాయం
- ప్రమాదాలకు గురి అవుతున్న ద్విచక్ర వాహనదారులు
- చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకోలు



విశాలాంధ్ర -రాజంపేట: రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోందని చెప్పడంలో సందేహం లేదు. ప్రధాన రహదారుల్లో సైతం ఆటో వాలా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. లైసెన్స్ లేకుండానే ఎంచక్క రోడ్లపైకి వచ్చి సమస్యను జఠిలం చేస్తున్నారు. చర్యలు చేపట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంతో తద్వారా చక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అనేకం. ఎక్కడ చెయ్యెత్తి అవ్వగానే అక్కడే వెంటనే ఆటో డ్రైవర్ బ్రేక్ వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలో ఆటోలు ఎక్కువ అయిపోయాయని, లైసెన్సు లేకుండానే ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లు. ఆటోల వల్ల రాజంపేటలో బస్టాండ్ నుంచి ఆర్ఎస్ రోడ్డులో వరకు ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఆటో డ్రైవర్లు ముందు వెనకా చూసుకోకుండా వారి ఇష్టారాజ్యంగా ఎలా పడితే అలా ఆటోలు తొలుత పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగే చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీళ్ళ విచ్చలవిడి డ్రైవింగ్ వలన ప్రజలు ప్రమాదంలో గురవుతున్నారని ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూత్ ఆటోలకు పోటీలు పడి ఆటోలు తోలుతూ ఓవర్టేక్ చేస్తూ ప్రమాదం జరగడానికి కారణం అవుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని ఆటో వాళ్లను లైసెన్సులు చెక్ చేసి ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని పట్టణ ప్రజానికం కోరుతున్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతూఅరచేతిలో సెల్ఫోన్ ఉంటే చాలు ప్రపంచాన్ని మర్చిపోతున్నారు. ఓవైపు వాహనం నడుపుతూ మరోవైపు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ఎదురుగా వస్తున్న వారికి భయాందోళన కలిగిస్తున్నారు. పోలీసులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదంటూ పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఏమాత్రం భయపడలేదు. దీనితోడు రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం వల్ల పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజానీకం కోరుతున్నారు.